

# మాతృహృదయము

వినమతి

సాయంత్రం ఫ్యాక్టరీనుండి అలసి పోయి నీరసంగా వస్తోన్న లచ్చమ్మ ఆ దృశ్యం చూసి "అమ్మో, అమ్మో, నా బిడ్డ" అంటూ అరుస్తూ అటువైపు పరుగెత్తింది

దూరంగా రోడ్డుమీద అప్పుడే నడవటం నేర్చుకున్న కొడుకు కూర్చొని ఇసుకలో ఆడుకొంటున్నాడు ఎదురుగా ఓ చిన్న కారు అతి వేగంగా వస్తోంది అదే పనిగా హారన్ మ్రోయిస్తూ

లచ్చమ్మ ఇటువైపునుండి పిచ్చిగా అరుస్తూ పరుగెత్తుతూంది అటునుండి కారు వేగంగా వస్తోంది మధ్యలో ఆ పసి నిసుగు మట్టి తింటూ నవ్వుకుంటున్నాడు

వేగంగా పరుగెత్తు కెళ్ళిన లచ్చమ్మ అమాంతం కొడుకు మీద పడిపోయింది వాడికి దెబ్బ తగలకుండా వాడు పొట్ట కిందకు వచ్చేట్టూ, మోకాళ్ళు, మోచేతులు క్రింద అనేట్లు పడింది కీఱు శబ్దం చేస్తూ కారు ఆగింది అప్పటికే చుట్టూ చాలా జనం చేరారు

కారులోంచి ఓ యువతీ, ఓ యువకుడూ దిగారు

"ఏం మునిగి పోయిందని అట్లా పరుగెత్తుకొచ్చి వాడిమీద పడింది ?" అంది యువతి వయ్యారంగా నిల్చొని చేతిలోని హ్యాండు బ్యాగు అటూ, ఇటూ ఊగిస్తూ

ఆమె పెదవులు ఎఱ్ఱగా రక్తవర్ణంలో గుండ్రంగా వున్నాయి ముఖం తళుక్కున మెరుస్తోంది నున్నగా వున్న చెక్కిళ్ళపై నుండి సాయంత్రపు లేయెండ ప్రతిబింబిస్తోంది జారిపోతున్న నైలాన్ సిల్క్ చీర – కాళ్ళకున్న ముఖమల్ చెప్పులు – ప్రేక్షకుల కళ్ళు ఒక్కసారి జిగేల్ మన్నాయ్

"చూచావా ? మాతృప్రేమ ఆమెతో ఎంత సాహసం చేయించిందో ? బిడ్డను కాపాడుకునేందుకు చూడు, ఆమె ప్రాణాన్ని ఎట్లా తెగించిందో?" అన్నాడు ప్రక్కనే దిగిన యువకుడు

"ఛీ" కోపంగా చూచింది ఆమె అతని వంక

"ఇక్కడగూడా కవిత్వమేనా? దయ చేసి తమరు మాట్లాడకండి ''

లచ్చమ్మ లేచింది నెమ్మదిగా పిల్లవాణ్ణి ఎత్తుకొని గుండెకు హత్తుకుంది ముఖం

నిండా చెమట ధారగా కారుతోంది ముఖానికి ఒక వైపున మట్టి బాగా అంటింది నుదుట తగిలిన చిన్న గాయం నుండి కొంచెంగా రక్తం చిమ్మింది

లచ్చమ్మ చీర చెంగుతో ముఖం తుడుచుకుంది మాట్లాడలేక పోతోంది రొప్పుతోంది విపరీతంగా

యువతి లచ్చమ్మను చూసి, అస హ్యంతో ముఖం చిట్లించింది జేబు గుడ్డతో మూతి తుడుచుకొని ప్రశ్నించింది

"ఏం మునిగి పోయిందని, అట్లా పరుగెత్తుకొచ్చి వాడిమీద పడ్డావు ?''

"బయపడ్డానండమ్మగోరూ, మొన్న నే మా యింటిపక్క పిల్లగాడు, బస్‌కింద పడి చచ్చిపోయిండు '' రొప్పుతో మధ్య మధ్య ఆగుతో చెప్పింది లచ్చమ్మ

''ఆ మాత్రం మాకు తెలియదా ? అదీగాక రోడ్డు మధ్యనా పిల్లల్ని వది లేది ? కనంగానే సరా ? ఛీ ! ''

''మా పిల్లదాని కప్పజెప్పి ఎల్లి న్నండి దొంగముండ, అది ఆటల రందిన బడి ఈణ్ణొదిలిపెట్టింది''

''ఇక మీదైనా జాగ్రత్త''

విస విస నడిచివెళ్ళి కారెక్కి స్టార్ట్ చేసింది యువకుడు కూడా కారెక్కాడు

''కూటికి గుడ్డకు లేకపోయినా, పంది కన్నట్లు పిల్లల్ని మ్నైతే కంటారు పెంచ టం మాత్రం చాతకాదు, ఛీ !''

కారు రివ్వున కదలి పోయింది

లచ్చమ్మకు చాలా కోపం వచ్చింది

''బొన్లే తల్లీ ! మీలాగ మాకు డబ్బి య్యకపోయినా ఈ పిల్లల్ని చ్చాడు దేముడు ఈళ్ళే మాకు డబ్బు''

కొడుకు నొక్కసారి గాఢంగా ముద్దె ట్టుకొంది

''నా బంగార్నాన్న, ఈడే ఎయ్యో రాల్నాకు''

లచ్చమ్మ ఇంటివేపు నడిచింది చుట్టూ మూగినజనం ఆమె సాహసానికి ఆశ్చర్యపోతూ ఎవరిదారిన వాళ్ళు వెళ్ళి పోయినారు

కొడుకుని విశ్రాంతిగా చంకనవేసు కొని ఎడమ చేత్తో వాణ్ణి పొదివి పట్టు కొని నెమ్మదిగా వెళ్తోంది ఇంటివైపు త్రోవలో ఇంటికి వెళ్తున్న నూకాలు, వాడి భార్యా కనిపించారు పాపం వాళ్ళ కొడుకే అయిదు రోజులక్రితం కారు క్రిందపడి చనిపోయాడు నూకాలు భార్య దిగులుపులుముకున్న ముఖంతో దీనంగా నడుస్తూ వస్తోంది

''ఆడు మనకి ప్రాప్తి లేడు ఏంజేత్తాం ఇసారించకే'' అంటున్నాడు నూకాలు

లచ్చమ్మ ఆమెను ఓదార్చింది

''ఊరుకోయే వదినా ఆడు నీ బిడ్డ గాడు. అందుకే ఆణ్ణి అకాల మిత్తి తన్నుకెల్లింది ఇసారపడి ఏం లాబం?''

''నేనూ అదే సెప్తున్నాను సెల్లెమ్మ.'' నూకాలు అందుకున్నాడు ''ఆడు మనకి పాప్తిలేడు. భగమంతుడికి కరుణే

ఉండాలిగాని వచ్చే ఏడుకల్లా ఇంకో నలుసు నీడూ ?''

పెండ్లయి రెండు సంవత్సరాలే ఐనా వాళ్ళకి వాడొక్కడే కొడుకు అందుకే వాడి పెళ్ళాం అంతగా బాధ పడ్తోంది లచ్చమ్మ దగ్గిరకు వెళ్ళి నూకాలు పెళ్ళాం చెయ్యి పట్టుకుని ఓదార్చింది దగ్గర్లోనే ఉన్న వాళ్ళ ఇంట్లోకి తీసికొని వెళ్ళి మంచం వేసి కూర్చోబెట్టింది నూకాలుభార్య


''వస్తా నన్నా, ఇంటి దగ్గర పిల్ల లేమయ్యారో ? ఔనుగాని కేసేమైంది?''

''కేసేమవుద్ది సెల్లెమ్మా ? ఈ రోజుల్లో నిలువునా మనుసుల్ని సంపి నోళ్ళకే ఏం గావడంలా అందుకే ఆ మారాజు రెండొందలిత్తానంటే సరేనన్నా'' జేబులోంచి నోట్ల కట్టతీసాడు అన్నీ పది రూపాయల నోట్లు లచ్చమ్మ కళ్ళు జిగేల్ మన్నాయ్ అంత డబ్బుని ఆమె చూడటం అదే మొదటిసారి, జీవితంలో

''మనం పిల్లల్ని కనగలం గాని డబ్బు సంపాయించలేం గదా ?''

దిగ్భ్రమతో ఆ నోట్ల వైపు అలాగే జూస్తున్న లచ్చమ్మ యాంత్రికంగా ''ఔన్లే'' అన్నది వెంటనే గాబరాపడి తేరుకొన్నది

''వస్తా నన్నా, వస్తా వదినమ్మా నువ్వు మాత్రం దిగులు పడవాక ఏం జేత్తాం అంతా ఆ దేవుడి దయ ''



స్నేహితుడు ఏమండోయ్, మీ వీధి గాడిదలకు నివాస స్థలంగా వుందే !
యింటి యజమాని ఆఁ లేదోయ్ ! ఒక వారం నుండి మా ఆవిడి సంగీత పాఠాలు మొదలుపెట్టిందిరే అప్పటి నుండి మాత్రమే

లచ్చమ్మ త్వరత్వరగా ఇంటి వేపు నడిచింది పెద్దకూతురు సీతాలు వంట చేస్తోంది

''యావేఁ దొంగముండా' పిల్లగాణ్ణొదిలి ఏం జేత్తుండావే'' గట్టిగా వీపు మీద రెండు చరిచింది

అది పెద్దగా ఏర్వడటం మొదలు పెట్టింది

''నేను వంటచేత్తా రాములికిచ్చా ఎత్తుకోమని, ఆ డొదిలి — పెట్టిండు గామోసు''

''ఏరా లచ్చికొడుకా పిల్లవాణ్ణెత్తుకోమంటే రోడ్డుమీద వొదిలిపెట్టి యేం

జేస్తుండావురా ?'' రెండో కొడుకు రాముల్ని నాలుగు బాదింది వాడు ఇల్లెగిరి పోయేటట్టు శోకాలు ఆరంభించాడు

అప్పుడే ఇంట్లో ప్రవేశిస్తున్న సోములు ఈ గొడవంతా విని చిరాకుతో అన్నాడు,

''యాందే గొడవ ఎందుకట్టా వాళ్ళని చెండుకు తింటన్నావ్?''

లచ్చమ్మ పిల్లవాణ్ణిదింపి శోకాలు మొదలెట్టింది

''ఎద్దుల్లాగ వున్నారు పిల్లోణ్ణెత్తుకోలేరా ఆణ్ణి రోడ్డుమీద ఇడిసిపెట్టిను పెమాదం, యామన్నా అయితే ఇంకేమన్నా వుందా?''

''సర్లే, సర్లే ఊర్కోయే గొడవా'' సోములు పిల్లవాణ్ణెత్తుకొని బయటికి వెళ్ళాడు

లచ్చమ్మ లేచివెళ్ళి ముఖం కడుక్కుంది ఆమె మనస్సునిండా ఏదో అర్థంగాని ఆందోళన నూకాలు దగ్గర చూచిన నోట్లకట్ట అనుక్షణం ఆమె కళ్ళముందు మెరుస్తోంది అస్పష్టమైన ఆలోచనలు మెదడును ముసురుతున్నాయి చాలా చిరాకుగా వుంది మనిషి

తనూ, మొగుడూ కష్టపడ్తే నెల కరవయ్ వస్తయ్ అందులో వాళ్ళకి ఏడుగురు పిల్లలు పనికెదిగిన వాళ్లెవరూ లేరు అంతా చిన్నపిల్లలు

''అబ్బ, రెండొందల రూపాయలే'' అనుకుంది లచ్చమ్మ

ఆరాత్రి భోంచేసి పడుకున్నపుడు కూడా అవే ఆలోచనలు ఆమెకు ఒక చేతిని పక్కన పండుకొనివున్న కొడుకు నడుంకిందగా పోనిచ్చి, రెండవ చేతిని రెండువవైపు చాచి, చూపుని గుడిసె చూరుమీద నిల్పి పండుకున్నప్పుడుకూడా లచ్చమ్మ మేధస్సులో ఇవే ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయ్ డబ్బు లేక పోవడం వలన తను ఎన్ని ఆలోచనలు వదులుకుందో, ఎన్ని కోర్కెలను అణుచుకుందో? ఒక్కసారిగా రెండువందలు, అందమైన - జీవితాని కాధారమైన - ప్రపంచాన్ని నడిపిస్తున్న నోట్లు, ఆలోచిస్తూ అలానే నిద్రపోయింది లచ్చమ్మ

నిద్రలో అందమైన కల -

అందంగావుంది సాయంత్రం విందు చేసుకుంటున్నారు లచ్చమ్మ కుటుంబం లోని సభ్యులు నాజూకుగా వున్న కలనేత చీరలో లచ్చమ్మ అందంగా ప్రకాశిస్తోంది కుటుంబంలోని సభ్యులందరూ కొత్త గుడ్డల్లో నవ్వుతున్నారు లచ్చమ్మ జాకెట్టులో హృదయాన్ని తాకుతూ గిలిగింతలు పెడ్తున్న నోట్లకట్ట మాటి మాటికీ ఎడమచేతిని గుండెలమీద పెట్టుకొని నోట్లకట్ట స్పర్శ ననుభవించి ఆనందిస్తోంది లచ్చమ్మ లచ్చమ్మ కిష్టమయిన కోడికూర

''మా భేషుగ్గా ఒండావ్ కాస్తిటు పడెయ్యహ" అంటున్నాడు సోములు

గరిటతో కూర వేసింది గరిట తిరగ వేసి సోములు మూతికి రాసింది

"థూత్" అన్నాడు సోములు నాలుక చాపి మూతి కంటిన పులుసు నాకుతున్నాడు లచ్చమ్మ నవ్వుతోంది

"అమ్మా చిలిమా కెల్దామే(" అదే పనిగా పులుసు జుర్రుకుంటున్నదల్లా• తలఎత్తి అంది సీతాలు

"ఎల్దామే ఎల్దామే" మారాంచేసాడు రాములు

"మేము సినిమా కెళ్తాం" సోములుతో అంది తను

అంతా భోజనాలుచేసి సినిమాకు బయల్దేరారు దారిలో పిల్లలకు రకరకాల ఆటబొమ్మలు కొనిపెట్టింది జాకెట్లోంచి నోట్లకట్ట తీసి గర్వంగా కొట్టువాడికి డబ్బిచ్చింది బయటికి తీసిన నోట్ల కట్ట పైనే అందరి కళ్ళూ దానివంక అంతా ఆశతో చూస్తున్నారు "ఎదవ జనం ఆల్లకి లేదనీ కుల్లుమోత్తనం థూత్" అనుకుంది లచ్చమ్మ

అంతలో భయమేసి జాకెట్లో పెట్టుకుంది నోట్లకట్ల

"ఆల్లంతా దొంగ సచ్చినోళ్ళు లాక్కెల్తే?" సినిమాలో అంతా ఒకే చోట కూర్చున్నారు ఎవరో అప్సరస నాట్యం చేస్తోంది

"నువ్వు గూడా అట్లాంటి గుడ్డలు తొడుక్కొని అట్లా సెయ్యవే" చెవులో రహస్యంగా అన్నాడు సోమ్ములు

"సీ' ఏందీ అల్లరి" నవ్వుకుంది లచ్చమ్మ

సినిమా నుండి వస్తున్నారు పిల్లలు కేరింతలాడ్తూ నవ్వుతున్నారు

ఎవరో అడిగారు "మీ సిన్న పిల్లగాడేడీ?"

లచ్చమ్మ ముఖాన్ని విచారం ఆవరించింది ఏమీ మాట్లాడలేక పోయింది

లచ్చమ్మ బదులు ఎవరో సమాధానమిచ్చారు "నీకు తెలియదా? పాపం ఆడు కారు కింద పడి చని పోయిన్డుగా"

లచ్చమ్మకు మెలుకువ వచ్చింది గుండెనిండా దిగులుగా, ఆందోళనగా వుంది

నడుం చుట్టూ రెండు చేతుల్నీ పోనిచ్చి పక్కకు లాగుతున్నారు ఎవరో

"ఏయ్",

"నేనేలేయె పిల్లగాణ్ణి అవతలకి నెట్టి ఇటుజరుగు"

సోములు నెమ్మదిగా మీదకు జరుగుతున్నాడు చేత్తో తమిడింది దూరంగా వేళ్ళకు తగులుతున్నాడు కొడుకు ఒక్కసారిగా సోముల్ని విదిలించి కొడుకుని గుండెమీద వేసుకొని ఒత్తుకొంది

"నా చిన్ని, నా కన్న, నా బంగారు నాయన"

వాడి ముఖాన్నీ, తలనీ ముద్దుల్తో నింపింది ఆమెకు తెలియకుండానే రెండు కన్నీటి చుక్కలు బుగ్గల మీదుగ క్రిందికి జారాయి ★